మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 12 ఏప్రిల్ 2025 పేజీలు 8

# అనుమతులను గడువులోగా మంజూరు చేయాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా చేయవలసిన పనులు మరియు మంజూరులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద

మిగతా 2లో

# శివనామస్మరణతో మారు మ్రోగుతున్న నల్లమల





## - వైభవంగా సలేశ్వరం లింగమయ్య ఉత్సవాలు ప్రారంభం







**లింగాల, మేజర్‌న్యూస్:** మండలంలోని అప్పాపూర్ చెంచుపెంట పరిధిలోని దట్టమైన లోతట్టుప్రాంతంలో వెలిసిన సలేశ్వరం లింగమయ్య బ్రహ్మోత్సవాలు వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. లింగమయ్య దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దట్టమైన నల్లమల్ల అడవంత జన సందోహంతో నిండిపోయింది. హర హర మహాదేవ శంభో శంకర, ఓం నమశ్శివాయ అంటూ శివనామ స్మరణ, శరణ ఘోషతో నల్లమల అడవంతా మారు మ్రోగుతున్నది. పున్నమి రోజు స్వామివారి సన్నిధానం ఎదురుగా జలపాతం వద్ద పుణ్యస్నానాలు ఆచరించడానికి వేలాదిగా తరలివస్తున్న భక్తులతో నల్లమల అడవి ప్రాంతం జనసంద్రమైంది. చెంచులే పూజారులుగా స్వామివారికి సేవలు అందించే ఈ ఉత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తుల పెద్ద సంఖ్యలో తరలి రావడంతో అటు ఫరహాబాద్ చెక్ పోస్ట్ నుండి రాంపూర్ ఇటు అప్పాయి పల్లి మీదుగా గిరిజ గుండాల నుంచి సలేశ్వరానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వెళ్లారు. లింగాల నుండి అప్పాయి పల్లి మీదుగా గిరిజ

మిగతా 2లో

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

## - నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 175 కోట్లతో 3500 ఇందిరమ్మ ఇళ్లు
## - మున్సిపాలిటీ కాంగ్రెస్ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్‌న్యూస్:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తిపారదర్శకంగా, నిజమైన లబ్ధిదారులకే అందేలా చూడాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కాంగ్రెస్ నాయకులకు సూచించారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ... గతంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ హయాంలో అన్ని రాష్ట్రాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని, దీంతో అన్ని రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇల్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో మరోసారి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా మక్తల్ నియోజకవర్గానికి 175 కోట్లతో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇల్లు దక్కాలని సూచించారు. పార్టీలకతీతంగా, ఎలాంటి భేషజాలకు పోకుండా పూరి గుడిసెలు, పెంకుటిల్లలో నివసిస్తున్న వారి వివరాలు తీసుకొని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. రాబోయే రోజుల్లో మరో 100 కోట్ల రూపాయలతో మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను సైతం తీసుకొచ్చేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మక్తల్ నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఇంటి నిర్మాణ సమయంలో ఫోటోలు దిగి తాను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పంపించడం జరుగుతుందని తెలిపారు. మక్తల్ నియోజకవర్గం అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తానని సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు ఈ సమావేశంలో నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# సి.టి స్కాన్ సదుపాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు

## - కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల మేజర్‌న్యూస్:** ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు,తక్కువ ఖర్చుతో ఖచ్చితమైన రోగ నిర్ధారణకు ఉపయోగపడే సి.టి స్కాన్ సదుపాయాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హస్పిటల్ నందు రేడియాలజీ ల్యాబ్ లోని 2.5 కోట్ల రూపాయల విలువైన సి.టీ స్కాన్ ను గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన రోగ నిర్ధారణ సేవలను అందించడానికి అత్యాధునిక కంప్యూటరైజ్డ్ టోమోగ్రఫీ (సి టి) స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన రోగనిర్ణయ సేవలు అందించవచ్చని, సూక్ష్మమైన లోపాలను కూడా ఇది గుర్తించగలదని తెలిపారు. దీని ద్వారా రోగులకు తగిన వైద్య



చికిత్సలు వేగంగా అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గతంలో సి టి స్కాన్ పరీక్షల కోసం ప్రజలు ఇతర పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అదే సౌకర్యం స్థానికంగా లభించడంతో ప్రజలు సమయం, ఖర్చును ఆదా చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తక్కువ ఖర్చుతో ఈ సేవలు లభించడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపశమనంగా

మిగతా 2లో

## అనుమతులను గడువులోగా మంజూరు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 4, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 2, మొత్తం 6 మందికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి ఎల్.డి.యం.భాస్కర్, భూ గర్భ జల వనరుల శాఖ డి.డి. రమా దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సి.టి స్కాన్ సదుపాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు ఈ సౌకర్యాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని విభాగాల వైద్యులు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన ఉత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు పొందాలన్న దృష్టికోణంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. సి.టి స్కాన్ యంత్రం ప్రారంభం ద్వారా ప్రజలు స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం లభిస్తుందని తెలిపారు. సాధారణంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో మాత్రమే ఉండే అత్యాధునిక సి.టి స్కాన్ యంత్రాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తునట్లు తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సి టి స్కాన్ సదుపాయం అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు బయటకు వెళ్లకుండా,సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకుంటూ,అవసరమైన వైద్య నిర్ధారణ సేవలు స్థానికంగానే పొందగలుగుతారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సిటి స్కాన్ ఏర్పాటుతో పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గనుందని, ఈ సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, ఆసుపత్రి సూపరిడెంట్ ఇందిర, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అమ్మినా.. కొన్న కఠిన చర్యలు : తహసిల్దార్ షాహిదా బేగం



**మల్దకల్ మేజర్ న్యూస్:** చౌక ధారల దుకాణాలలో రేషన్ బియ్యం అమ్మిన కొన్న కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ షాహిద బేగం సూర్య దినపత్రికకు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ షాహిద్ బేగం మాట్లాడుతూ మల్దకల్ మండల కేంద్రంలోని 25 గ్రామ పంచాయతీలలో 30 రేషన్ దుకాణంలో ఈనెల 4వ తేదీన తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసిల్దార్ షాహిద బేగం కోరారు. రేషన్ షాప్ కి సంబంధించిన రేషన్ బియ్యం దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## వైభవోపేతంగా హరిహరసుతుని జన్మనక్షత్ర అభిషేకాలు ప్రత్యేక పూజలు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజిదగ్గర వెలసిన సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవస్థానములో శుక్రవారం హరిహరసుతుడు అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీ అయ్యప్పస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలతో మరియు భస్మ గంధ కుంకుమ జలాలతో ఆవునెయ్యితో పుష్పాలతో అభిషేకాలు జరిపీ ధూపదీప నైవేద్యాలతో మహామంగళహారతి సమర్పించిన అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఖానాపూర్ గ్రామపంచాయతీల ోని సేవ్య నాయక్ తండాకి చెందిన సభవాట్ గోపాల్ నాయక్ కూతురు లావణ్య వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన,బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అభిమన్యు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# సలేశ్వరం జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా అధికారులు

### - సలేశ్వరం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రతి ఏటా చైత్రమాస శుద్ధ పౌర్ణమి రోజు జరిగే సలేశ్వరం జాతర ఉత్సవాలకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు సలేశ్వరం వెళ్ళేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి లింగమయ్య స్వామిని దర్శించుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండలం పరిధిలోగల శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారిలో గల ఫరహాబాద్ చౌరస్తా నుంచి 8 కిలోమీటర్లు నల్లమల అడవి ప్రాంతం గుండా రాంపూర్ చెంచు పెంట వరకు వాహనాల్లో వెళ్లి అక్కడినుండి కాలినడకన మూడు కిలోమీటర్ల మేర నడిచి వెళ్లి కొండల్లో కోనల్లో జాలువారే జలపాతం లోయలో వెలసిన లింగమయ్య స్వామిని దర్శించుకోవడం అనవాయితి గా వస్తుంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి వెళ్లే ముందు వస్తున్నాం లింగమయ్య అంటూ తిరిగివచ్చే తిరిగి వచ్చేటప్పుడు వెళ్లి వస్తాము లింగమయ్య అంటూ భక్తుల అర్ధనాదాలు లోయలో మార్ మ్రోగుతుంది.చైత్ర మాస పౌర్ణమి రోజు ఉదయం తెల్లవారుజామునే జాలువారే జలపాతం లో మరియు గుండంలో స్నానం ఆచరించి లింగమయ్య స్వామిని దర్శించుకుంటే కోరుకున్న కోరికలు నెర వేర తాయని భక్తుల విశ్వాసం లింగమయ్య స్వామి వద్ద అనాదిగా చెర్చులుగా పూజారులుగా వ్యవహరిస్తున్నారు.తమ వ్యాపారాలు మూడు రోజులపాటు నిర్వహిస్తారు. మూడు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలకు అటవి శాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. చిన్నపిల్లల నుంచి పండు ముదుసలి వరకు ఎన్నో సుదూర ప్రాంతాల నుంచి వ్యాయ ప్రయాసలకు ఓర్చి లింగమయ్య స్వామిని దర్శించుకుని వెళుతుంటారు. లోయలో లింగమయ్య స్వామి భక్తుల దర్శనం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫరహాబాద్ నుంచి రాంపూర్ వరకు వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. లోయలో ఉన్న లింగమయ్య స్వామిని దర్శనం చేసుకుని తిరిగి తిరిగి రాంపూర్ పెంట సమీపంలో కొండ అంచనా వివిధ కుల సంఘాలు ప్రజా సంఘాలు అన్నదానం ఏర్పాటు చేసి త్రాగునీటి సరఫరా చేశారు. ప్రతి ఏటా చైత్ర మాస పౌర్ణమి రోజున లింగమయ్య స్వామిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం అనే భక్తుల విశ్వాసం భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చెంచులు లోయలో అన్ని ఏర్పాటు చేశారు.

## మహిళా సంఘాల బలోపేతానికి కృషి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహిళా సంఘాల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆర్పీ ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిల్పారామాన్ని అభివృద్ధి చేస్తున్నామని, మీ యొక్క చేతివృత్తులకు సంబంధించిన ఏవైనా వస్తువులను అక్కడ విక్రయించుకోవచ్చు అని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులకు ఎవరికైనా షాపులు కావాలంటే కమీషనర్ ని సంప్రదించాలని, షాప్స్ కు సంబంధించిన విధివిధానాలను తెలుసుకోవాలన్నారు. మీ అందరి సహకారం తో మేము వేసిన తొలి అడుగు విజయవంతం అయిందన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా సెంటర్ నందు మొదటి బ్యాచ్ లో 240 మంది మహిళలు వివిధ ట్రేడ్ లలో శిక్షణ పొందారని , 250 మందితో రెండో బ్యాచ్ ను సైతం ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. గతంలో మీరు మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించినందుకు మిమ్మల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరలో వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ లు వస్తాయని, మన పిల్లలను హైదరాబాద్ లాంటి నగరాల్లో శిక్షణా సెంటర్లకు పంపించాలంటే చాలా ఆర్థిక భారం పడుతుందన్నారు. అందుకే ఎలాంటి ఆర్థిక భారం పడకుండా అనుభవజ్ఞులైన హైదరాబాద్ లెక్చరర్స్ ను నియమించి, మహబూబ్ నగర్ ఫస్ట్ కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ పట్టణం లోని యువతకు, నిరుద్యోగులకు అంబేద్కర్ కళాభవన్ లో ఎస్సై, కానిస్టేబుల్, వీఆర్ఏ, వీఆర్వో, టెట్, డీఎస్సీ, వంటి తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా ప్రత్యేక కోచింగ్ ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు సంబంధించిన వివరాలను మీమీ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతకు చేరవేయాలన్నారు. ఈ ఉచిత శిక్షణ యందు మొదటి బ్యాచ్ లో 700 నుంచి 1000 మంది నిరుద్యోగ యువతకు అవకాశం ఉంటుందన్నారు. 90 రోజుల పాటు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తామని , ఈ నెల 16 నుంచి ఎస్సై , కానిస్టేబుల్ ఉద్యోగాలకు శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ సమయం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, అప్లికేషన్స్ కొరకు మరియు వాటి సబ్మిషన్ కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆర్పీలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ సెంటర్ కోసం మున్సిపల్ కార్యాలయం లో ఉన్న మెప్మా భవనాన్ని ఆయన పరిశీలించారు. కంప్యూటర్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆర్పీ లకు సూచించారు . కంప్యూటర్ శిక్షణ తరగతులను త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ




**మల్దకల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరూ తమకు నచ్చిన వివిధ విభాగాలలో ఉపాధి పొందాలనే ఉద్యేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శుక్రవారం ప్రజా పరిషత్ కార్యాలయంలో సంబంధిత కౌంటర్ ద్వారా జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి కి దరఖాస్తు ఫారం అందజేస్తున్నట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఫారంతో పాటు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, పత్రం (క్యాస్ట్ సర్టిఫికెట్) ఆదాయ ధ్రువీకరణ పత్రం (ఇన్కమ్ సర్టిఫికెట్) బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లు, ఫోటో జత చేసి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమాచార అధికారి పెద్ద నరసన్న, కంప్యూటర్ ఆపరేటర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారు మ్రోగుతున్న నల్లమల

(మొదటి పేజీ తరువాయి)

గుండాల వరకు ప్రైవేట్ వాహనాలు నడిచాయి. గిరిజ గుండాల నుంచి 8 కిలోమీటర్లు అడవిలో రాళ్లు పొదల మధ్య రాత్రి పగలు కాలినడకన భక్తులు సలేశ్వరానికి తరలి వెళుతున్నారు. వయోలింగ భేదం లేకుండా గుంపులు గుంపులుగా వచ్చిపోయే భక్తులతో అడవి తల్లి పులకించి పోతుంటే ఎత్తు పల్లాల మధ్య ఇరుకైన మార్గాలలో భక్తులు నడుస్తూ ఓంకారంతో శివనామ స్మరణతో అడవంతా దద్దరిల్లుతున్నది. మోకాళ్ళ కురువనే దుర్భేద్యమైన గుట్టను ఎక్కడానికి భక్తులు నానయాతనాలు అనుభవించిన మనసులో శివుని ఆరాధిస్తూనే ప్రయాణం సాగించారు. దారి పొడవునా నీటి సౌకర్యం లేకపోవడంతో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆదేశాల మేరకు అప్పాయిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కార్యదర్శి వెంకటేష్ ట్యాంకర్ల ద్వారా తాగునీటి వసతిని గిరిజ గుండాల వద్ద కల్పించారు. భక్తుల కోసం హైదరాబాద్ కు చెందిన విరాట్ ఇంటీరియర్స్ 11వ వార్షికోత్సవ అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవరాజ్ ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బంది టోల్గేట్ ఫీజులను వసూలు చేస్తూ భక్తులను తనిఖీలు నిర్వహించి అడవి లోపలికి పంపిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదించడంతో దారి పొడవునా డ్రమ్ములను, సంచులను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వస్తువులను అందులో వేయాలని భక్తులకు అటవీ సిబ్బంది అవగాహన కల్పిస్తూ అటవీ పరిరక్షణకు తగు జాగ్రత్త తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్ గిరిజ గుండాల వద్దనే ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్త చర్యలను చేపట్టారు.లింగాల ఎంతో ప్రశస్తి చెందిన పురాతనమైన శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం రాత్రి నిర్వహించే పెద్ద తెరు తిలకించి సలేశ్వరం వెళ్లె భక్తుల సౌకర్యర్థం ఆలయంలో వసతులు కల్పిస్తూ ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ తెలిపారు.అటు రాంపూర్ మీదుగా కూడా భక్తులు సలేశ్వరం క్షేత్రానికి రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.

## బిజెపి బలోపేతమే ఏకైక లక్ష్యం

### - బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశంలో అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** మండలంలో భారతీయ జనతా పార్టీ క్రియాశీలక సభ్యులు మరియు బూత్ అధ్యక్షుల సమావేశం మండల అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు అధ్యక్షతన శుక్రవారం అచ్చంపేట పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి బలమైన సత్తితోందని రానున్న స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచే విధంగా ప్రతి ఒక్కరు బూత్ స్థాయి కార్యకర్తల నుంచి పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅథి దులుగా రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు బాలాజీ, రేణయ్య, రాష్ట్ర గిరిజన మోర్చ నాయకులు గణేష్ మోడీ, రాష్ట్రమహిళా మొర్చ కార్యవర్గ సభ్యురాలు ఆర్.కమల, రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ సభ్యుడు హమీద్, అచ్చంపేట మండల కార్యదర్శి కె జ్యోతి, అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్,ఈ కార్యక్రమం లో.రమేశ్. తిరుపతయ్య, భారత్ నాయక్, సతీష్, శంకర్, శేఖర్ ఆంజనేయులు , హరికృష్ణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పొన్నకల్‌లో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పునకల్ లో శుక్రవారం జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అడ్డాకుల మండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు గ్రామ వీధుల్లో పాదయాత్ర నిర్వహించి ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడి సత్యము వైన్ షా భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆచరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు అనంతరం బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీష్, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కందూరు నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హేమ వర్ధన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, దశరథ్ రెడ్డి, ఆజం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### - సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో వరి ధాన్యం పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలలో సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న మల్కాపూర్ ,పారుపల్లి ,అనంతపూర్ ,చంద్ర పల్లి గ్రామ లలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సింగిల్ విండో సీఈవో శ్రీరామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి .శేఖర్, నాయకులు పారుపల్లి కృష్ణయ్య ,యాదయ్య, రాములు గౌడ్, రామస్వామి, రవి యాదవ్, ఆశన్న గౌడ్, కొత్తపల్లి లక్ష్మయ్య యాదవ్, సింగిల్ విండో సిబ్బంది భాస్కర్ , మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల పనులు వెంటనే పూర్తి చేసి..

# మిగిలిపోయిన భూసేకరణను వేగవంతం చేయాలి

### - ఇరిగేషన్. రెవెన్యూ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు పూర్తి పూర్తిచేసేందుకు మిగిలిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, భూ నిర్వాసితుల పునరావాస ఏర్పాట్ల పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బుద్ధారం పెద్ద చెరువు, గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించిన భూసేకరణ పై ప్రధానంగా చర్చించారు. బుద్ధారం పెద్ద చెరువుకు సంబంధించిన 11.57 ఎకరాల భూమికి వారం రోజుల్లో అవార్డ్ పాస్ చేయాలని అనంతరం వెంటనే ధరణి పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. చెరువు లోపల అవసరమైన 205 ఎకరాల స్థలానికి సంబంధించి 109 ఎకరాలకు త్వరలో అవార్డ్ పాస్ చేయాలని మిగిలిన 96 ఎకరాలకు సర్వే చేయించాలని ఆర్డీఓ ను ఆదేశించారు. సర్వే అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి సర్వే పూర్తి అయిన 18 ఎకరాలకు, మరో 388 ఎకరాల స్థలానికి అవార్డ్ పాస్ చేయించాలని, ఇరిగేషన్ శాఖ తరపున వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మిగిలిన 197 ఎకరాలకు సర్వే చేయించాల్సిందిగా సూచించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు వేగవంతంగా జరగాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు డి కేశవరావు మిగతా డీ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక టీకాకరణ ప్రణాళికను సిద్ధం చేయండి

### - వలస కుటుంబాల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



**నాగర్కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** ప్రత్యేక టీకాకరణ కార్యక్రమ ప్రణాళికను సిద్ధం చేయలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం జాతీయ సురక్ష మాతృత్వ దినోత్సవము సందర్భంగా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఆశ నోడల్ పర్సన్స్ మరియు ఆశా ఫెసిలిటేటర్స్‌కు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డి.ఎం అండ్ హెచ్.ఒ.మాట్లాడుతూ ప్రతి గర్భవతి సురక్షితమాతృత్వం పొందాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఏప్రిల్, మే, జూన్ నెలలలో నిర్వహించే ప్రత్యేక టీకా కరుణ కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి టీకా కరుణ చేయించుకుని, మిగిలిపోయిన చిన్నారులు ఎవరైనా ఉంటే జాబితాను సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా కన్స్ట్రక్షన్ సైట్స్, ఇటుక మరియు బోగ్గు బట్టీల దగ్గర, వలస కుటుంబాల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 21-26 ఏప్రిల్ (7రోజులు), 21-28 మే(7 రోజులు),23బి30 జూన్ (7 రోజులు) తేదీలలో ప్రతిరోజు టీకాకరణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన దంపతుల, గర్భవతుల మరియు చిన్నారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. వడదెబ్బ నివారణ చర్యల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని,ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేసుకోవాలి, ఏ విధంగా వినియోగించుకోవాలో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ అజహర్ మాట్లాడుతూ ప్రత్యేక టీకా కరణ శిబిరానికి అన్ని రకాల వ్యాక్సిన్ లను, టీకాలు ఇవ్వవలసిన చిన్నారుల, గర్భవతుల జాబితాను, తప్పనిసరిగా ఏఎన్ఎంలు తమ వెంట తీసుకపోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రవి కుమార్, పర్యవేక్షణ సిబ్బంది కోట్ర నిరంజన్, రాజేష్, విజయ్ కుమార్, మంగమ్మ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా నోడల్ పర్సన్స్ మరియు ఆశా ఫెసిలిటేటర్స్ పాల్గొన్నారు.

## జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ పోస్టు పై వివాదానికి ముగింపు పలకాలి

### - ఉపాధ్యాయ సంఘాల జేఏసీ



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ పోస్టు లో పనిచేయడానికి ప్రభుత్వ యాజమాన్యం మరియు స్థానిక సంస్థలు అనే తేడా లేకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ అర్హులేనని, జీఓ 1214 లోని పేర్కొన్నది కూడా అదేనని, గత ఇరవై సంవత్సరాలుగా లేని ఈ అంశాన్ని కొంతమంది కావాలని వివాదంగా మారుస్తున్నారని వెంటనే ఈ అంశాన్ని కొనసాగించకుండా వివాదానికి ముగింపు పలకాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ కు మెమోరాండంను ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, వెంకటేష్, తపస్ అధ్యక్షుడు సునీల్ కుమార్, పై ఆర్ టీ యు తెలంగాణ అధ్యక్షుడు శ్యామ్ బాబు, డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ గౌడ్, ప్రభాకర్, సురేంద్రనాథ్, రాజగోపాల్ సింగ్ (ఎస్ ఎల్ టి ఏ), టి రాఘవేందర్(బిసిటిఏ)బీ మహమూద్ (టి పి టి ఎఫ్)బీ పట్నం చె న్నయ్య (బిటిఎఫ్), శ్రీరాములు శ్రీనివాసులు (ఆర్ యు పి పి)బీ సతీష్ (టీఎస్ టి యు), హీరాలాల్(టి జి యు ఎస్)బీ జి రామ్ రెడ్డి, మురళి (టి ఆర్ టి ఎఫ్) గోపి శంకర్ (టి యు టి ఎఫ్) లతోపాటు పలు ఉపాధ్యాయులు సంఘాల నేతలు పాల్గొన్నారు.

## తాడిపర్తి లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాక సమావేశం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ఏఐసీసీ పీసీసీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాక సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు గుండ్రాతి గణేష్ గౌడ్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ డాక్టర్ గుమ్మడి వెన్నెల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా ఇన్చార్జి కోఆర్డినేటర్ అహ్మద్ నసిర్ హాజరయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ 11 ఏప్రిల్ 1827న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతి బాపులే భారతదేశంలో కుల వివక్షతను మహిళా విద్య అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు ఆయన జీవితాన్ని విద్యా అనుగారిన వర్గాల అభివృద్ధికి అంటరానితనము కుల వ్యవస్థ నిర్మూలన కోసం అంకితం చేశారని భావితరాల అభివృద్ధి కోసం చూపిన మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు అంతకుముందుకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు గ్రామంలో పాదయాత్రతో చేశారు ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు సేవాదళ్ అధ్యక్షులు జానకి రాములు వనపర్తి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దేవన్న యాదవ్ దివాంగుల సెల్ అధ్యక్షులు గంజాయి రమేష్ వనపర్తి జిల్లా సోషల్ మీడియాకు ఆర్డినేటర్ పాతపల్లి శేఖర్ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం వినోద్ ఎస్టి స్టేట్ సెక్రటరీ దివాంజ నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్ %చీూఖ×% అధ్యక్షులు రోహిత్ వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు వెంకటనారాయణ పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ జిల్లా గణపురం మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ శ్రీరంగాపూర్ మండల పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ చిన్నంబావి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ నాగర్జున తాడిపర్తి గ్రామ అధ్యక్షుడు చింతల చెన్నయ్య మాజీ సర్పంచ్ జోగు శాంతన్న జోగు ఎలీషా తదితరులున్నారు.

## మద్దిమడుగులో కొనసాగుతున్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలు



**పదర, మేజర్ న్యూస్,** పదర మండల పరిధిలోని శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ దేశవత్ రాముల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాములు, ఆలయ కార్యనిర్ణాధికారి నర్సింలు మాట్లాడుతూ ఈనెల పదవ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 12వ తేదీ వరకు కొనసాగుతాయని కొనసాగుతాయనివారు తెలిపారు, బ్రహ్మోత్సవాలకు వచ్చే హనుమాన్ దీక్ష స్వాములకు, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు, శుక్రవారం నాడు గవ్వంతర పూజలు, హోమం, మన్య సూక్త హోమం, రుద్రవోహం, గరుడ వాహన సేవ, రాత్రికి లోక కళ్యాణార్ధం శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు నాయక్, ఆలయ కార్యం అధికారి నర్సింలు, ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి - పీ యూ అధ్యాపకులు



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనం ముందు తమను క్రమబద్ధీకరించాలని ఒప్పంద అధ్యాపకులు ఆందోళన నిర్వహించి, నల్ల బ్యాడ్జెస్ ధరించి విధులు నిర్వహించారు. అనంతరం అడ్మిన్ నుంచి ఫార్మసీ కాలేజీ వరకు భారీ ర్యాలీ చేసి, మహనీయుల జయంతి ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒప్పందద్దపు సంఘం నాయకులు డాక్టర్ భూమయ్య మాట్లాడుతూ ,యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను పేర్మినెంట్ చెయ్యాలని,నెట్, సెట్ పిహెచ్డి పీడిఎఫ్ అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వము ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించకుండా జీవో నెంబర్ 21ను విడుదల చేయడము బాధాకరం అని, యూనివర్సిటీ ల ప్రారంభం నుంచి ఇప్పటివరకు చాలి చాలని జీతం తో పనిచేస్తున్నామని,ప్రభుత్వం స్పందించకుంటే త్వరలో సమ్మె కి వెళ్లి, యూనివర్సిటీ లను స్తంభింప చేస్తామని, జీవో 21 ను రద్దు చెయ్యాలని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డా పర్వతాలు, డా రవికుమార్, డాక్టర్ సుదర్శన్ రెడ్డి డాక్టర్ కర్ణాకర్ రెడ్డి డాక్టర్ శివకుమార్ సింగ్, డా జిమ్మి కార్టన్, డా శిలాస్, డా వెంకటేష్, డాక్టర్ వేణు డాక్టర్ జ్ఞానేశ్వర్, స్వాతి అయేషా హస్మి తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కోయిల్‌కొండా మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న మల్కాపూర్ గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వారు తెలియజేశారు. వరి ధాన్యం పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, కోయిలకొండ మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, పి శేఖర్, రామస్వామి ,మాధవరెడ్డి, మోహన్ గౌడ్ , తిరుమలయ్య పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రిపై వైల్డ్ లైఫ్ అనిమల్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలి

### - హెచ్‌సియూ భూములను జంతువులను రక్షించాలి

### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆనాటి మొదటి తెలంగాణ ఉద్యమంలో దాదాపు 369 మంది ఉద్యమకారులను బలి చేసుకున్న తరువాత పాప ప్రక్షాళన కోసం అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఇచ్చిన వేలాది ఎకరాల భూమిని టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు అమ్ముకోవడానికి చూడడం పాపాపురతం అంటూ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నెమలిని చంపిన పాపానికి ఎంతోమంది ప్రముఖులను జైల్‌లో పెట్టిన కోర్టులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన జంతు జాతులను బాస్మి పటాలను చేసి వాటి నిర్మూలన చేసిన అధికారులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా వైల్డ్ లైఫ్ అనిమల్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద మొదటి ముద్దాయిగా చేయాలని డిమాండ్ చేశారు. జంతు రక్షణకై పోరాడుతున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై కేసులను వెంటనే ఎత్తివేయాలని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూములపై పూర్తి అధికారాలను సెంట్రల్ యూనివర్సిటీకి కట్టబెట్టాలని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సుప్రీంకోర్టు హైకోర్టు ల ఆర్డర్లను కూడా పక్కకు పెట్టి నాశనం గాంచిన పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీసిన ఈ క్రూరమైన చర్యకు బాధ్యులైన ప్రతి ఒక్కరిని వదలకుండా కఠిన చర్యలు క్రిమినల్ క్రిమినల్ కేసులను బుక్ చేయాలన్నారు. వీటి పరిశీలన నిమిత్తం విచ్చేసిన సుప్రీంకోర్టు పరిశీలతల దృష్టికి వచ్చిన అన్ని రకాల అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని పరిధిలోని గచ్చిబౌలి కంచ గచ్చిబౌలి భూములను పూర్తిగా పరిరక్షించాలని నాశనం వెనుక ఆనాటి కెసిఆర్ ఉంటే ఈనాడు రేవంత్ మోపైనాడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ వెంటనే రేవంత్ రెడ్డిని బాధ్యతల నుండి తొలగించి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షించకపోతే భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున అక్కడి విద్యార్థి యువజన నాయకులను కలుపుకొని సెంట్రల్ భూముల సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

### : మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ అన్నారు. శుక్రవారం బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ కల్వకుర్తి అధ్యక్షుడు మేకల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు, ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం మాజీ మంత్రి చిత్తరంజన్ దాసు మాట్లాడుతూ బీసీలందరూ సంఘటితం అయితేనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు, అదేవిధంగా వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా హాలిడే ప్రకటించాలన్నారు, హైదరాబాదులో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ ఎదుట మహాత్మ పూలే విగ్రహం నెలకొల్పాలని, 20,000 కోట్లతో బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా పాలమూరు చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీసీ సప్లై సాధన కమిటీ ముఖ్య సలహాదారు ఆనంద్ కుమార్, దుర్గా ప్రసాద్, గంగాధర్ చారి, కరెంట్ రాజు, కార్యదర్శి గోపాల్, బీజేపీ నాయకులు రాంగోపాల్ రెడ్డి, బాబి, నరేష్ , శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, సైదులు యాదవ్, రేష్మ, బీసీ సంక్షేమ సంఘం పెద్ద యాదవ్, బిసి నాయకులు ధరమోని గణేష్, శ్రీనివాస్ యాదవ్, బీఎస్పీ నాయకులు గడ్డమీద వెంకటయ్య, అంజి, టిఆర్ఎస్ నాయకులు మల్లేష్, మేదర సంఘం , ముదిరాజ్ సంఘం స్వర్ణ కార సంఘం, విశ్వకర్మ సంఘం, పద్మశాలి సంఘం, రజక సంఘం, సగర సంఘం,విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుంది

### - బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కుందేల సైదులు

**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గోలి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఎం. కె హాల్ లో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కుందేల సైదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతుందని తెలిపారు, రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు, బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేశ వ్యాప్తంగా సంబరాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించాం అని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టే దిశగా వెళ్తున్నట్లు స్పష్టం చేశారు, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పార్టీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు మరియు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, పదరా మండల అధ్యక్షులు కొయ్యల మల్లేష్ మాదిగ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్ర గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు ఎలిజాల చంద్రయ్య ఉప్పల పరమేష్ నోముల శ్రీనివాస్ గౌడ్ ఎలిజాల మహేష్ నోముల పరమేష్ గౌడ్ గోలి శివ ఎలిజాల అభిరం జిల్ల శివ నక్క సందీప్ యాదవ్ ఎర్ర గిన్నెల వెంకటేష్ చారి డీజే రాజు నోముల శంకర్ గౌడ్ వెంకన్న గోలి అంజి మాధగోని సతీష్ గౌడ్ క్రాంతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ విజయ శోభాయాత్రను విజయవంతం చేయండి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో నేడు శనివారం బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ పసుపుల భీమేష్ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని,ఈ శోభాయాత్ర పట్టణ కేంద్రంలోని ఆజాద్ నగర్ చౌరస్తా ఉమామహేశ్వర ఆలయం నుండి సాయంత్రము 4:30 నిమిషాలకు ప్రారంభమై చత్రపతి నగర్, యాదవ నగర్,బ్రాహ్మణవాడ,వాకిటి వీధి, గాంధీ చౌక్, ఆజాద్ నగర్ మీదుగా శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం కు చేరుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ ప్రజా ప్రతినిధులు, పట్టణ వివిధ పార్టీల ప్రముఖులు, అధికారులు,అనధికారులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సంఘాల సభ్యులు, వివిధ భజన మండలీల సభ్యులు, వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా సహ కార్యదర్శి భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్,సహ సంయోజక్ శివ. గోరక్ష ప్రముక్ అనిల్, మండల సంయోజక్ రామాంజనేయులు, నవీన్, పరశు రాం, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో మొదటి అకడమిక్ కౌన్సిల్ సమావేశం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు ఆద్వర్యంలో శుక్రవారం విద్యాసంవత్సరంలో మొదటి అకడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు యూనివర్సిటీ అకాడమిక్ డీన్ లు ప్రొఫెసర్ చెన్నప్ప, ప్రొఫెసర్ జయపాల్ రెడ్డి మరియు అకాడమిక్ సబ్జెక్టు నిపుణులు ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటప్రసాద్ లు హాజరయ్యారు. ఈ సమావేశంలో అకాడమిక్ క్యాలెండర్ రూపకల్పన, సిలబస్‌ను అభివృద్ధి చేయడం విద్యా విధానం మరియు పాఠ్యాంశాలను సమర్ధవంతంగా అభివృద్ధి చేయడం, సవరించడం, ప్రశ్నాపత్రాల నమూనా, పరీక్ష రుసుము నిర్ణయం, పరీక్షలు నిర్వహించడం, మూల్యాంకన విధానం మరియ మాడరేషన్ నియమాలు డిటెండ్ నియమాలు, ప్రోగ్రాముల వివరణ,విద్యా సంబంధిత నిబంధనలు మరియు ఇతరాత్ర మార్గదర్శకాలను రూపొందించడం గురించి చర్చించడం జరిగింది. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలునాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ మరియు బోర్డ్ ఆఫ్ సబ్జెక్టు సభ్యులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సంస్థలు



యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ను విద్యార్థులు వినియోగించుకోవాలని సత్యసాయి సేవ సమితి కన్వీనర్ విష్ణు ప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక వేద ఉన్నత పాఠశాలలో పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశ పరీక్ష ఉచిత కోచింగ్ కేంద్రాన్ని మధ్యాహ్నం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత కోచింగ్ 11 ఏప్రిల్ నుంచి మే 11 వరకు నిర్వహించబడునని ఆసక్తి ఉన్న విద్యార్థులు రేపు మధ్యాహ్నం రెండు గంటలకు స్థానిక వేద పాఠశాలకు వద్దకు రావాలని పిలుపునిచ్చారు. కొడంగల్ నియోజకవర్గము లోని పరిసర గ్రామాలలోని విద్యార్థిని, విద్యార్థులకు పాలిటెక్నిక్ కోచింగ్ ఉచితంగా అందించబడునని అన్నారు. మరిన్ని వివరాలకు 9177984180,8008842373 నంబర్లను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యువ సమన్వయకర్త వెంకట్ రాములు, బోధకులు అవిటి మల్లికార్జున్, శ్రీనివాస్, పరంజ్యోతి పాల్గొన్నారు.

## జ్యోతీ బాయ్ జన్మదినాన ఉచిత కోచింగ్ ప్రారంభం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా ఉచిత పాలిటెక్నిక్ మరియు టిఎస్ఆర్జెసి కోచింగ్ ప్రారంబించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జనార్ధన్ ,మహాత్మ జ్యోతిబా చిత్రపటానికి పూలమాలలు వేశారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులు ఉచిత పాలిటెక్నిక్ మరియు టీఎస్ ఆర్ జె సి బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ మహబూబ్నగర్ పట్టణంలోని నవ భారతి విద్యా ఆలయంలో ప్రారంభం చేయడం జరిగిందని గతంలో స్టేట్ రెండు పది 20 మొదలైన ర్యాంకులు బీసీ మేధావుల సంఘం పాలిటెక్నిక్ యందు రావడం జరిగిందని కావున ప్రతి ఒక్కరూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓసీలు కూడా ఈ కోచింగ్ సెంటర్ యందు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్లు వారు తెలియజేశారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించడం కోసం ఆయన 198 జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ హరినాథ్ గౌడ్, అశ్విని చంద్రశేఖర్ బాలరాజ్, శేఖర్ గౌడ్ రఘునందన్ గౌడ్ రాజేష్ రవికుమార్ మొదలైన వారు తోపాటు పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను కొనసాగిస్తాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే 199 వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణం, పద్మావతి కాలనీ లోని గ్రీన్ బెల్ట్ లో గల పూలే విగ్రహానికి యెన్నం శ్రీనివాసరెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,అధికారులు,బి.సి.సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంట్లో ఒక్క మహిళ చదువుకుంటే ఆ ఇంట్లో మొత్తం విద్యావంతులు తయారు అవుతారని నమ్మిన వ్యక్తి పూలే గారని ఆయన చెప్పారు. బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న కాలంలోనే మన పిల్లలు చదువుకోవాలని తన సొంత డబ్బులతో పాఠశాలలు ఏర్పాటు చేసి ఉచితంగా మన పిల్లలకు విద్యను అందించారని, బడుగు బలహీన వర్గాలకు కూడా విద్యలో సమాన అవకాశాలు ఉండాలని భావించారని ఆయన తెలిపారు. విద్య మీద ప్రజా ప్రభుత్వం దృష్టి పెట్టిందంటే దానికి స్ఫూర్తి జ్యోతిబాపూలే గారే అని ఆయన అన్నారు. ఆ రోజు బ్రిటిష్ వారు పాలిస్తున్న కాలంలోనే చదువు అంటే ఎవరికి తెలియని సమయంలో మన పిల్లలు చదువుకోవాలని, ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించిన ఘనత పూలే గారిది అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కూడా విద్య లో సమాన అవకాశాలు ఉండాలని చెప్పి, మొట్టమొదటగా బ్రిటిష్ వారిని ఒప్పించిన ఘనత మహాత్మ జ్యోతిబాపూలే చేశారని, కొన్ని లక్షల మంది మేధావులను తయారు చేసే ఆలోచన విధానానికి రూపకల్పన చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని ఆయన చెప్పారు. అంబేద్కర్ కూడా జ్యోతిబాపూలే ని కబీర్ ని తమ గురువులుగా భావించి విద్యావ్యవస్థలో విద్యా విధానంలో జ్యోతిబాపూలే చూపిన మార్గంలోనే నడవాలని చెప్పి వారు జ్యోతిబాపూలే స్ఫూర్తితోనే రాజ్యాంగంలోని పీఠిక లోని అంశాలను అంబేద్కర్ చేర్చడం జరిగిందని, ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగాన్ని రచించిన దానికి స్ఫూర్తి జ్యోతిబాపూలే ఆలోచన విధానం అని ఆయన అన్నారు. దాదాపుగా వందల సంవత్సరాల క్రితమే నైపుణ్య అభివృద్ధి అనేది ఎట్లా ఉండాలి అని చెప్పి ఒక ఆలోచన చేసిన వ్యక్తి, కులవృత్తుల నుంచి బయటికి వచ్చి స్కిల్ ట్రైనింగ్ తీసుకోవాలి అని చెప్పి ఆరోజు ఎన్నో పుస్తకాల ద్వారా రచనల ద్వారా వారు చెప్పారని, అలాగే విద్యలో బానిసత్వం ఉండకూడదని, ఆలోచనలో బానిసత్వం ఉండకూడదని, ఆలోచనలు ఉన్నతంగా ఉండాలి అని చెప్పి వారు రాసిన " గులాం గిరి" అనే సంపుటిలో చాలా స్పష్టంగా చెప్పారని, అందుకే ఈరోజు మేము జ్యోతిబాపూలే ఆలోచన విధానాన్ని అందిపుచ్చుకుని వారి ఆలోచనలకు అనుగుణంగానే మహబూబ్ నగర్ పట్టణంలో కావచ్చు, లేదా మహబూబ్ నగర్ జిల్లాలో కావచ్చు జిల్లా కలెక్టర్ సహకారం తోటి విద్య మీద దృష్టిపెట్టి పేద వర్గాలు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమమైన విద్యను అందించే కార్యక్రమంలో ఇప్పుడు ముందుకు పోతున్నామని ఆయన తెలిపారు, అంతేకాకుండా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను లర్నింగ్ సెంటర్ గా మార్పు చేసి, మున్సిపల్ కార్పొరేషన్ కు అప్పగించే జీవో ఈరోజు లేదా రేపో రాబోతుంది అని ఆయన తెలిపారు. దానికి పూలే అంబేద్కర్ లర్నింగ్ సెంటర్ అని నామకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన,కుల వివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహనీయుడని అన్నారు .వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా బిసి స్టడీ సర్కిల్ లో శిక్షణ పొందిన నాగర్ కర్నూల్ జిల్లా కు చెందిన శ్రీకాంత్ గ్రూప్ 1 లో ఎంపిక అయినందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, గంజి ఆంజనేయులు, ఏర్పుల నాగరాజు, అవేజ్, అజ్మత్ అలి, సల్మాన్, లింగం నాయక్, గోనెల శ్రీనివాస్, కిషన్ నాయక్, సామ్యూల్ దాసరి, నవనీత, చర్ల శ్రీనివాసులు, ఎరుకలి శ్రీనివాసులు, బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్ ఇందిర, డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** అఖిల భారత కిసాన్ సభ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దామరగిద్ద మండలం మూస్తాపేట గ్రామంలో జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకముందు రైతుని రాజును చేస్తాం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం కనీసం మద్దతు ధరల చట్టం తీసుకుని వస్తాం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తాం అని రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి ఆ హామీలన్నీ కూడా విస్మరించి రైతాంగానికి వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్పొరేట్లకు సబ్సిడీలు ఇస్తూ రైతులకు సబ్సిడీ ఎత్తేస్తూ రైతులు పండిస్తున్నటువంటి పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించకపోగా విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందుల యొక్క ధరలు విపరీతంగా పెంచుతూ ఈరోజు రైతుని నడ్డి విరుస్తున్నటువంటి పరిస్థితి దేశంలో కొనసాగుతుందన్నారు రైతు ఉద్యమ నేత జగజిత్ సింగ్ డల్లే వాలే రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 131 రోజులు నిరాహారదీక్ష చేపడితే కనీసం దీక్ష శిబిరానికి కేంద్ర మంత్రులు గాని సంబంధిత అధికారులు కానీ ఏ ఒక్కరు కూడా పోయి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు. కేద్రం లో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వానికి రైతాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి మరొకసారి బయటపడిందని ఈ సందర్భంగా అన్నారు కాబట్టి రైతులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు కార్యక్రమంలో నాయకులు లాలప్ప సర్పంచ్, గోవిందు సిద్ధప్ప రాజు భీంసేన్,సాయి,చందు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్లులో కెసిఆర్ సభను విజయవంతం చేయాలి : బిఆర్ఎస్ నాయకులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సమితి రజతోత్సవ సభ కు, జన సమీకరణ సన్నాహక సమావేశం నాగసానిపల్లె గ్రామంలో పై విషయం పురస్కరించుకుని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ గురించి దిశా నిర్దేశం చేస్తూ పార్టీ యొక్క 25 సంవత్సరాల సుధీర్ గా పోరాట ఫలితాల గురించి రజదోత్సవ మహాసభ నిర్వహిస్తున్నట్లు దాని ప్రాముఖ్యత గురించి ప్రజలకు శ్రీరంగాపూర్ మండల పార్టీ నాయకులు నాగసానిపల్లె వెంకటాపురం, జానంపేట గ్రామాలలో కార్యకర్తల ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండలం తెరాస నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వెంకటస్వామి,సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు గౌడ నాయక్,నాగసనిపల్లె మాజీ సర్పంచ్ ఆంజనేయులు తెరాస నాయకులు, గ్రామ అధ్యక్షులు, యస్ రామకృష్ణ,యమ్, శేఖర్ నాయుడు.జి, సురేష్ , జి.ఆంజనేయలు, బాలకృష్ణ, మధు, శ్రీనివాసులు,దయాకర్, దస్తగిరి, రాజు, విష్ణు, శాంతయ్య,రవీందర్. యమ్ శేఖర్,రాజేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా కొన్నూరు వాసి ఎర్రమల్ల మొగిలిన్న



**మదనాపురం మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 14న, ప్రపంచ మేధావి,భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, ఈ దేశానికి దిశ నిర్దేశాన్ని చూపించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ ఉత్సవాల కమిటీ వేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమ కెరటం, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జె. ఎ. సి.వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి రావడం జరిగింది. ఉత్సవాల కమిటీ చైర్మన్ గా మీసాల మల్లేష్ ను ఎన్నుకోవడం జరిగింది, ఉత్సవాల కమిటీ కోఆర్డినేటర్ గా రాపోలు రాములు ను మరియు కన్వినర్ ను ఎన్నుకోవడం జరిగింది, మదనాపురం మండలం కోన్నూరు గ్రామానికి చెందిన తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రమల్ల మొగిలన్న ను అంబేద్కర్ రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది, కమిటీ తదనంతరం కమిటీలో సభ్యులంతా ఏప్రిల్ 14న, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని, జై భీమ్ ర్యాలీ తీయాలని నిర్ణయించడం జరిగింది. ఈ ర్యాలీ ఏప్రిల్ 14న సాయంత్రం నాలుగు గంటలకు భాషీర్ భాగ్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం నుండి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ఉంటుంది.కావున ఈ ర్యాలీలో అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, కవులు,కళాకారులు, మేధావులు, విద్యార్థులు, తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ ర్యాలిని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం




**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ మేరాలైన ఆన్లైన్ మోసాలు,ముఖ్యంగా విద్యార్థులు యువత ఆన్లైన్ గేమ్లు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,గుర్తు తెలియని కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రత నియమాలపై,ఫోన్ కు వచ్చినటువంటి ఓటీపీలు, లింకులను ఓపెన్ చేయొద్దని,ఆన్లైన్లో డబ్బులు కోల్పోయినట్లయితే టోల్ ఫ్రీ నంబర్1930కు సమాచారం ఇవ్వాలని,శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సురేష్, కానిస్టేబుల్స్ భాస్కర్, అశోక్, ఆంజనేయులు,ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన వ్యతిరేకిస్తూ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని జామా మసీదులో ముస్లింలు శుక్రవారం నమాజ్ అనంతరం పట్టణ ముస్లిం కమిటీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు, ప్లే కార్డులతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లింలు నమాజ్ అనంతరం ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయానికి తరలి వెళ్లి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం యూత్ కమిటీ నాయకులు తౌఫిక్ మాట్లాడితే ముస్లింల మనోభావాల స్వేచ్ఛకు, రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చేందని విమర్శించారు. ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం అనేక బిల్లులను ప్రవేశ పెట్టబోతున్నారని వారు అన్నారు. తక్షణమే ఈ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా అల్తాఫ్ బేగ్, ఫరీద్, అన్సార్, నిసార్, అలీ, షేక్ పాషా, తౌఫిక్, ఖయ్యూం, అశ్వక్, ఇమ్రాన్, అల్తాఫ్, సమీర్, కరీం, మోహిన్, గౌస్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు స్పందించండి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిరుమలాపూర్,కోర్ర తాండ గ్రామాలలో పిచ్చికుక్కలు మేకలు,లేగదూడలపై దాడి చేసి చంపేస్తున్నాయి.స్థానిక అధికారులు స్పందించి పిచ్చి కుక్కల నుండి రక్షించాలని స్థానికులు తెలిపారు.

# ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలి

### - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ :** ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందెల చూడాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి కోరారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఛాంబర్ లో బల్మూర్(గట్టు త తుమ్మెన్) ఊరుకొండ(రాచాలపల్లి) మండలాల్లో ఇటీవల జరిగిన మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గర్భవతుల నమోదును, చేసిన రక్త, మూత్ర పరీక్షల వివరాలను, ప్రసవ చరిత్రను , ప్రత్యక్ష మరియు పరోక్ష కారణాలను , మాతృ మరణాలను నివారించగల పరిస్థితులను జిల్లా మాతృ మరణాల సమీక్ష కమిటీ ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ సమీక్షించారు. ప్రతి గర్భవతికి మరియు వారి కుటుంబ సభ్యులకు రక్తహీనత నివారణపై ప్రత్యేకంగా అవగాహన కలిగించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తరచుగా గర్భవతినీ మరియు వారి కుటుంబ సభ్యులను కలుస్తూ ఐరన్ ఫోలిక్ మరియు కాల్షియం మాత్రల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది గర్భవతులలో ఏమైనా ప్రమాదకర లక్షణాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ చే వెంటనే పరీక్ష చేయించాలని సూచించారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ నీలిమ మాట్లాడుతూ గర్భవతులలో ఏవైనా ప్రమాదకర లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సిబ్బంది వెంటనే మా దృష్టికి తీసుకురావడం వల్ల, దానికి తగ్గట్టుగా ప్రసవ ప్రణాళిక చేయడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం. హెచ్. ఓ. డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నాగర్ కర్నూల్ గైనకాలజిస్ట్ డాక్టర్ నీలిమ, డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, డి డి ఎం సందీప్ రావు, కోట్ర నిరంజన్, డి. పి. హెచ్. ఎన్. ఓ. మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణను గొంతునులిమి దాడి చేసి హతమార్చిన ట్రాన్స్ జెండర్స్

### - రామకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఆసుపత్రి ముందు బంధువుల ఆందోళన



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా: మల్దకల్ మండల కేంద్రానికి చెందిన రామకృష్ణ (25) అనే యువకుడు నాతో కలిసి తిరగడం లేదనే నెపంతో, ఈ మధ్యకాలం ఫోన్ మాట్లాడడం లేదని గద్వాలకు చెందిన ట్రాన్స్ జెండర్ శివ (శివాణి) తో పాటు మరో ముగ్గురు ట్రాన్స్ జెండర్స్ కలిసి మల్దకల్ గ్రామానికి చెందిన రామకృష్ణ అనే యువకుడి ఇంట్లో ప్రవేశించి ఇంటిలోపల తలుపులు వేసి ఆ యువకుడిని నోట్లో బట్టపెట్టి గొంతు నులిమి, విచక్షణ రహితంగా దాడి చేయగా అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో గమనించిన ట్రాన్స్ జెండర్స్ నలుగురు కలిసి ఓ వాహనంలో జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్యులకు చూయించగా రామకృష్ణ మృతి చెందాడని వైద్యులు చెప్పడంతో అక్కడినుండి ట్రాన్స్ జెండర్స్ పారిపోవడం జరిగిందని బంధువులు ఆరోపణ. రామకృష్ణ సోదరి వివాహానికి కుటుంబ సభ్యులు అందరూ వెళ్లడంతో వారితో పాటు రామకృష్ణ కూడా వివాహానికి బయల్దేరే సమయంలో ఈ ఘటన జరిగిందని బంధువుల ఆరోపణ. ప్రస్తుతం ట్రాన్స్ జెండర్ (శివాణీ) వారి అమ్మ పోలీసుల అధీనంలో ఉన్నట్లు సమాచారం. మృతి చెందిన రామకృష్ణకు 4 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం కాగా ప్రస్తుతం ఆయనకు భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నట్టు సమాచారం. మృతి చెందిన రామకృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని ఆసుపత్రి ముందు బంధువులు ఆందోళన.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి పురస్కరించుకొని మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే నిరుపేదల పక్షాన ఉంటూ సంఘసంస్కర్తగా రచయితగా విప్లవ కారునిగా ఉంటూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రతి మహిళలకు విద్య అందించి ఆ కుటుంబంలో వెలుగులు నింపాలని పోరాడి ముందుకు వెళ్లి విజయం సాధించారని తెలియజేస్తూఆయన పోరాటాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి, రఘుపతి రెడ్డి గూడూరు శేఖర్ గంజి బాలరాజ్ భరత్ కుమార్ రెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా జరుపుకుందాం : ఎస్సై రామ్ లాల్ నాయక్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ఈనెల 12న జరగబోయే హనుమాన్ జయంతి పండుగ వేడుకల సందర్భంగా చిన్న చింతకుంట మండల కేంద్రంతో పాటు ఇతర గ్రామాలలో జరగబోయే హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకొని పోలీసు వారికి సహకరించాలని స్థానిక ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు ఎస్సై మాట్లాడుతూ ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా భక్తులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా అందరు సహకరించి ప్రశాంత వాతావరణంలో జరుపుకునేటట్లు ప్రతి ఒక్కరు సహకరించలన్నారు. కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గాధిర్యాల్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న గాధిర్యాల్ గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ. మాజీ ఎంపీపీ శాంతి బాయ్. ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని వారు తెలియజేశారు. వరి ధాన్యం పండించిన రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, విష్ణువర్ధన్ రెడ్డి. వేణుగోపాల్ రెడ్డి. మాజీ ఎంపీపీ రాధారెడ్డి. ఎస్టీ సెల్ అధ్యక్షుడు సునీల్ కుమార్. విష్ణువర్ధన్ రెడ్డి. ఫీల్ అసిస్టెంట్ లక్ష్మీ కాంత్ రెడ్డి. గోపాల్ రెడ్డి. మాజీ ఎంపిటిసి కోట్ల రాములమ్మ. పుట్టి శంకర. హనుమయ్య. చౌదర్ నారాయణ. ఎస్ హనుమయ్య. నిర్మల. బుగ్గయ్య. జి అంజి. ఈ హనుమయ్య. ఈ ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## టిపిఎస్కే ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని టి పి ఎస్ కే, ఐద్వా జిల్లా కార్యదర్శిలు వి కురుమూర్తి,వి పద్మ ఆధ్వర్యంలో పట్టణంలోని మోతి నగర్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల కోసం జ్యోతిరావు పూలే జీవితాంతం పనిచేశారని,చదువు ప్రాధాన్యత గుర్తించి 1848లో వెనకబడిన కులాల మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి చదువును నేర్పిన మహనీయుడు పూలే ఆశలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.కార్యక్రమంలో విజయ, యాదమ్మ,మల్లేష్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్.
### డి.రాజేష్ బాబు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నుండి పురస్కారించుకొని శుక్రవారం అంబేద్కర్ జయంతి కార్యక్రమం జిల్లా కేంద్రంలో ని డిస్ట్రిక్ట్ కోర్టు ఆవరణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనిధి, జూనియర్ సివిల్ జడ్జ్, నాగర్ కర్నూల్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే రవికాంత్ మధుసూదన్ చీఫ్ ఎల్.ఏ.డి.సి. బార్ అసోసియేషన్ మెంబర్స్, జ్యూడిషియల్ ఉద్యోగులుపాల్గొన్నారు

## కందూరులో అంబలి కేంద్రం ప్రారంభం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో కీర్తిశేషులు ఉప్పల హనుమయ్య, ఉప్పల పుష్పమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు మాజీ సర్పంచ్ ఉప్పల శ్రీకాంత్ ఉప్పల రమేష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా గ్రామంలో అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కారెడ్డి సుదర్శన్ రెడ్డి, గంగపురి యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కాటవరం శంకర్, శ్యామ్ సుందర్ రెడ్డి, ఆకుల కృష్ణయ్య, రవీందర్, మారుతి నాగరాజ్ గౌడ్, రామకృష్ణ, ఆర్టీసీ మన్యం, ఆంజనేయులు గౌడ్, నేరేటి కొమ్మ మల్లేష్, బొంబాయి బుచ్చి, జంగం శీను, జంగం రవి, చిన్న గౌడ్, తిరుపతి నాయక్, రవి నాయక్, వడ్డే రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రేపు డా:బిఆర్ వర్సిటీ సాధికారిత వారోత్సవాలు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** డా:బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని డా బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆదేశానుసారం ఎం వి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అంబేద్కర్ ప్రాంతీయ అధ్యయన కేంద్రం లో సామాజిక సాధికారిత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ డా జి.సత్యనారాయణ గౌడ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వారోత్సవాలలో భాగంగానేడు" భారత రాజ్యాంగం - సామాజిక న్యాయం" అనే అంశం పై ఉపన్యాస కార్యక్రమం నిర్వహించబడును. 13 న భారత రాజ్యాంగ ప్రవేశికను ఎలా అర్థం చేసుకున్నారు" అనే అంశం పై విద్యార్థులకు ఉపన్యాస పోటీలను ఉదయం 10 గంటలనుండి నిర్వహించబడును. ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి విజేతకు 1200 రూపాయలు మరియు ద్వితీయ బహుమతి విజేతకు 800 రూపాయలు నగదు పురస్కారాన్ని ప్రధానం చేయబడును. కార్యక్రమాలలో మహబూబ్నగర్ రీజినల్ సెంటర్ పరిధిలోని డా.భూ ఆర్ అంబేద్కర్ సార్వత్రిక పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం యూజీ,పీజీ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు మరియు కౌన్సిలర్స్, పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని రీజినల్ కోఆర్డినేటర్ డా సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ ఉపన్యాస పోటీలలో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను ఎం వి ఎస్ కళాశాల లో నమోదు చేసుకోవాలని లేదా 7382929609 నెంబర్ కు ఫోన్ చెయ్యాలని ఆయన సూచించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ అనుబంధ గ్రామం దుబ్బ పల్లి స్టేజ్ దగ్గర శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీష్, హేమ వర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, దేవరకద్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ హమ్మద్, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గ్రామానికి చెందిన మిట్ట కడుపుల హనుమంతు మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించాగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి మాజీ సర్పంచ్ సత్యాశీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం తోఆయన స్పందించి మానవత దృక్పథంతో ఆ రూపాయలు పంపించగా నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేమాన్ వెంకటస్వామి ఉపాధ్యక్షులు యూత్ ఉపాధ్యక్షులు సింగారపు చరణ్ నాయకులు వడ్డేమాన్ శివ గువ్వల చెన్నయ్య స్వామి మహేష్ శేషు ఎల్ల స్వామి పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం.. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి సుధా.



**పెద్దమందడి మేజర్ న్యూస్:** చిరుధాన్యాల తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిరుధాన్యాలకు సంబంధించిన ఆహార ఉత్పత్తులను తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పిసుధ తెలిపారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో చిరుధాన్యాల తో తయారుచేసిన ఆహారానికి సంబంధించిన వంటకాలపై గర్భిణీ స్త్రీలు బాలింతల కు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రమాదేవి. రాణి చిట్టెమ్మ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరిట ఘరానా మోసం..

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన జాబ్ ఇప్పిస్తానని,డబ్బులు తీసుకున్న వ్యక్తులపై కేసు నమోదు అయిన సంఘటన మండల పరిధిలోని మరికల్ చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మరికల్ గ్రామానికి చెందిన నీల ప్రసాద్,నీల వెంకటేష్,తాండూర్ కు చెందిన వీర మణెమ్మ అనే వ్యక్తులు మండల పరిధిలోని దాయపంతులపల్లి గ్రామానికి చెందిన వడ్ల రాఘవేందర్ దగ్గర రూ.3,50,000ల నగదును 2020సంవత్సరంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన జాబ్ ఇప్పిస్తామని తీసుకున్నారు.ఇప్పటివరకు జాబ్ ఇప్పించలేరు,డబ్బులు తిరిగి ఇవ్వలేదు.రాఘవేందర్ డబ్బులు ఇవ్వమని అడగగా చంపుతామని బెదిరిస్తున్నారని,రాఘవేందర్ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని,చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## నూతన పంచాయతీ సెక్రెటరీకి ఎస్సీ పెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానం.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఇటీవల శ్రీరంగాపూర్ మండల కేంద్రంకు బదిలీపై వచ్చిన పంచాయతీ సెక్రటరీ సహదేవుడుకి శుక్రవారం శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ కార్యదర్శి బి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ కార్యదర్శి బి రమేష్, వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న, శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ప్రదేశం కన్వీనర్ జె లక్ష్మణ్, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ పెడరేషన్ కన్వీనర్ కే చంద్రయ్య, మండల యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్,పట్టణ యూత్ కన్వీనర్ వంశీదేవ్, గ్రామస్తులు నాగరాజు, గంగయ్య, మరియు ఎస్సీ పెడరేషన్ సభ్యులు బి చంద్రయ్య, జె చెన్నయ్య, జె వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఫండ్స్‌తో మంచినీటి బోరు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని అయినాపూర్ పంచాయతీ పరిధిలోని సుకూర్ లింగంపల్లి లో ప్రజలు కొన్ని నెలలుగా తాగునీటి కోసం తీవ్రంగా అవస్థలు పడ్డారు. గ్రామ సమీపంలోనే భీమ నది ఉన్న నీరు అడుగంటడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆనంతరం గ్రామంలోని మారెమ్మ దేవి ఆలయ సమీపంలో ఎంపీడీవో నిధుల ద్వారా శుక్రవారం పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పూజలు చేసి మంచినీటి బోరు పనులు ప్రారంభించారు. ఆనంతరం బోరులో పుష్కలంగా నీరు పడటంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. తాగు నీటి సమస్య పరిష్కరం కావడంతో గ్రామస్తులు మండల అదికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి భగత్ సింగ్, స్పెషల్ ఆఫీసర్ సుధీర్, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## పియులో విద్యార్థి ఉద్యమకారుల సమ్మేళనం పోస్టర్ రిలీజ్



**మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్:** ఈనెల 16న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరగబోయే సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులు, విద్యార్థులు, కవులు, కళాకారులు, జర్నలిస్టు, పాల్గొనాలను అన్నారు.శుక్రవారం యూనివర్సిటీ గేట్ ముందు పోస్టర్ రిలీజ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు.కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారులు, గాయకుడు నరసింహ, అన్వర్, వినోద్ కుమార్, రంజిత్ పుట్ట, కుమారస్వామి పుట్ట, వంశీ, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** హరిహర పుత్ర అయ్యప్ప స్వామి యొక్క జన్మదిన వేడుకలను శుక్రవారం అమరచింత మండలం లోని అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి కి అభిషేకం, అష్టోత్తర, పడిపూజలను గురు స్వామి మాకం నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యామ భాస్కర్, మేర్వరాజు, అంజి గౌడ్, రవికాంత్, పారుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ




**గోపాలపేట మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వామి జన్మదిన పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు అదేవిధంగా బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు ప్రైవేటు పాఠశాలలో చిన్నారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో పూలే, కస్తూర్బా గాంధీ జన్మదిన వేడుకలు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి కోట్లాదిమంది హక్కుల ను కాపాడి మహాత్మా అని గర్వంగా పిలుచు కున్న వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం జిల్లా కేంద్రంలో ని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయం రాధా క్రిష్ణ భవన్ లో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి వెంకట సెట్టి, యుగంధర్ రెడ్డి, ప్రభాకర్, సంజీవగౌడ్, శ్రీనివాసులు, పాండురంగయ్య, పాపిరెడ్డి, బాలస్వామిరావు,పోలా శ్రీనివాసులు,ప్రసాద్, జానకి రాములు, విష్ణుమూర్తి తదితరులతోపాటు విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగానే నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శివశంకర్, కృష్ణ, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్ గోపాల్, రాములు, జగదీశ్వర్, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పరిధిలోని అనంతసాగర్ గ్రామం చిన్నముదురు గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివ. శ్రీరాములు స్వామి భాస్కర్ రాములు బంతిని నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మజ్యోతి బాపూలే జయంతి వేడుకలు



నవాబుపేట్ మేజర్ న్యూస్: బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన,జన బాంధవుడు,నవ సమాజ స్థాపనకు భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన మహాత్మజ్యోతి బాపూలే జయంతి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు గున్నాల నీలకంఠం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరిలింగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివకుమార్, జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, శాంతయ్య, బాలయ్య, చిర్ప సత్యం, కొల్లి నరసింహులు, కమ్మరి కేశవులు, ధ్యవని ఆనంద్, కోట్ల రాజేష్, బంక వెంకటయ్య, సంద పెంటయ్య,గొల్ల రాజు,పోమాల నరేష్, మచ్చేందర్, వడ్ల సత్యం, యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకలు



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను ఆయా పార్టీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటి యూ జిల్లా కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం మాణిక్యరాజు, ఎం కురుమయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గండీటి చిన్న, పత్తి మహేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గోనెల ఆనంద్, ప్రచార కార్యదర్శి టంకర శ్రీనివాస్, హరిప్రసాద్ పాల్గొన్నారు. పూలే అంబేద్కర్ జాతర ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి 198 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని పాత డీఈవో కార్యాలయం ఆవరణలోని మహాత్మ జ్యోతి రావు పూలే దంపతుల విగ్రహాలకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పూలే అంబేద్కర్ జాతర స్పోక్స్ పర్సన్ జుట్ల రవి కుమార్, అధ్యక్షుడు సిరసినోళ్ల బాలరాజ్, సీనియర్ నాయకులు బోయపల్లి నర్సిములు, కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు సాయి బాబా, యువ నాయకులు జాన్సన్ బాబు, ఎయిర్ టెల్ కృష్ణ, విష్ణు, ల్యాబ్ రామకృష్ణ పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 193 వ జయంతి వేడుకలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఆధునిక భారత సామాజిక విప్లవోద్యమ నిర్మాత మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో ఉప్పునుంతల, కంసాన్పల్లి మరిపల్లి, తాడూరు గ్రామాలలో నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యా అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు బాపులే అని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్టానంత రెడ్డి ,చింతకాయల శ్రీనివాసులు, రామచంద్రయ్య, సిహెచ్ సుధాకర్, బాలు, శేఖర్ గౌడ్, ఉమా మహేశ్వర దేవస్థాన డైరెక్టర్ లక్ష్మయ్య, కెవిపిఎస్ మండల నాయకులు మాగాని ప్రశాంత్, మహేష్, మరి పెల్లి గ్రామ కెవిపిఎస్ గ్రామ నాయకులు శ్రీను, అశోక్, భరత్, లక్ష్మయ్య, దేవేందర్, రవి, చెన్నకేశవులు, రేణయ్య గౌడ్, రమేష్ గౌడ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల ఐక్య పోరాటాలతోనే రాజ్యాధికారం తాలూకా బిసి సెల్ అధ్యక్షులు యాదయ్య



**లింగాల, మేజర్ న్యూస్:** బహుజనుల ఐక్య పోరాటాల ద్వారానే రాజ్యాధికారం సాధ్యమని తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలే విగ్రహాన్ని అంబటిపల్లిలో ఏర్పాటుకు తనవంతుగా ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయము అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం జనరల్ సెక్రెటరీ కస్తూరి జగదీశ్వర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బంగారయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చుతారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటస్వామి యాసానీ, వరకవి వెంకటరాజు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు నాయక్, పరమేష్, వేముల భాష, సాయి రెడ్డి, బిజెపి గ్రామ అధ్యక్షుడు అతినారపు వెంకటయ్య, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ సాగర్, ప్రసాద్ పబ్బతి సాయిబాబు, సిపిఐ మహిళా నాయకురాలు పార్వతమ్మ, మైనార్టీ నాయకులు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి పూలే కి భారతరత్న ఇవ్వాలి బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు, స్త్రీలు చదువుకోవాల్సిందే అని పట్టుబట్టి, ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త, బడుగు బలహీన పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, బీసీ జర్నలిస్టు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్లపల్లి దుర్గేష్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ కో కన్వీనర్ కేశవులు, పాలమూరు వనజీవి, సామాజిక కార్యకర్త రామానంద్, బీసీ సమాజ్ నాయకులు రాఘవేందర్ గౌడ్, వీరప్ప, మల్లేపల్లి నరసింహ, భీమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యు టీ ఎఫ్ ఆధ్వర్యంలో..




**జడ్చర్ల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( యు టీ ఎఫ్) ఆధ్వర్యంలో భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల మండల వనరుల కేంద్రం ఆవరణలో ఉన్న మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యు టీ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .నర్సిములు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమ సమాజాన్ని పూలే కాంక్షించారని బడుగు బలహీన వర్గాల కోసం అనేక పాఠశాలలు ప్రారంభించారని, వితంతు వివాహాలను ప్రోత్సాహించాడని, దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం, రక్తనాళాల వంటి వారని చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మన్యం, శ్రీనివాస్, మండల నాయకులు చిన్న వెంకటయ్య, కృష్ణ, నరేష్, శంకర్ బాబు, మల్లస్వామి, ప్రభావతి,తిరుమలయ్య, నజీర్,లక్ష్మయ్య,హర్యా నాయక్, రవికుమార్ పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబారావు పూలే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిబారావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఆ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పురపాలిక కమిషనర్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, బుక్క మహేష్, నాయకులు కోనేటి నరసింహులు, గుండు వెంకటేష్, పార్వతమ్మ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు..



**వనపర్తి మేజర్ న్యూస్ :** సమ సమాజ నిర్మాణం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన జ్యోతిబాపూలే స్ఫూర్తితో తెలంగాణలోని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిద్దామని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పిలుపునిచ్చారు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ (ప్రజా భవన్ )లో పూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం వనపర్తి పట్టణంలో శుక్రవారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య మాజీ కౌన్సిలర్స్ వినోద్ గౌడ్ కృష్ణ బాబు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి జ్యోతిరావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది మన దేశంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసిన మహెూన్నత మహానుభావుల్లో మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే ఒకరు. మహిళా విద్యకు తొలి పాఠశాలను స్థాపించి, తన సతీమణి సావిత్రీబాయి పూలే తో కలిసి దేశంలో తొలి గురువుగా మారారు. సత్యశోధక సమాజాన్ని 1873 ఏర్పాటు చేసి, సామాజిక వివక్ష, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారు దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు విద్య, స్వాభిమానాన్ని అందించేందుకు జీవితాన్ని అంకితం చేశారు. బాల్యవివాహ వ్యతిరేకంగా, సతీ వ్యవస్థ వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు విద్య లేనివాడు అంధుడు. జ్ఞానమే విముక్తి జ్యోతిరావు పూలే ఈ జయంతి సందర్భంగా మనమంతా సమానత్వం, విద్యా హక్కు, న్యాయం కోసం పోరాడిన మహానేతను గౌరవంగా స్మరించుకుందాం ఆయన చూపిన మార్గంలో నడుద్దాం ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దిలీప్ డైరెక్టర్ సూరి ప్రసాద్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ సంగాకర గోర్ల అనిల్ కుమార్ ఆరిఫ్ పాషా బాయ్ సమీర్ శివ గౌడ్ గజ్జల రాజు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరం యువత పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు బలహీన వర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం కృషిచేసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి ఏ.ఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, డిసిఆర్బి సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, మరియు ఎసైలు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...



**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** సమాజ సంస్కర్త మహానేత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని జోన్-%ఎ××% డీఐజీ కార్యాలయం మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ డి. జానకి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహిళల విద్యా సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. అన్ని తరాల వారికి ఆయన ఆలోచనలు మార్గదర్శిగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పీ రాములు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ సుదర్శన్, ఏ.ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఎస్ బి ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఆర్ ఐ లు కృష్ణయ్య, రవి, నగేష్ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకున్నారు.

## జ్యోతి భాయ్ పూలే అందరికీ ఆదర్శం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కుల నిర్మూలన అంటరానితనం మరియు మహిళా విద్య కృషికి మరియు మహిళలకు సమాన హక్కులు కల్పించుటకు కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ దగ్గర జ్యోతిబాపూలే విగ్రహానికి శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూకుడు శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు బుక్క స్వామి,ఉపాధ్యక్షులు గోనెల వెంకటేశ్వర్లు , ప్రచార కార్యదర్శి పాశం గోపాల్, కార్యదర్శులు రాయల రమేష్ , రెడ్డిపల్లి నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ని శుక్రవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన దేశానికి చేసిన సేవలను స్మరింప చేసుకున్నారు స్థానిక మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు మండల పరిధిలోని తాడిపర్తి బుద్ధారం గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు




**మక్తల్ మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శనివారము పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహరెడ్డి నివాసంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలోపులే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆపార్టీ శ్రేణులు ఘనంగానివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ కౌన్సర్ అన్వర్ హుసేన్, జగ్గాలి రాములు,పార్టీ సీనియర్ నాయకులు జుట్ల.శంకర్, అశోక్ కుమార్ గౌడ్ రుద్రాసముద్రం రాంలింగం, మన్నాన్, కుమ్మరి రవి,ఫ్యాట నర్సింహా,యువ నాయకులు జుట్ల.సాగర్, శివారెడ్డిచిట్యాల ఉమాశంకర్ గౌడ్, సాదిక్ గుంటి రఘు,అంబ్రెష్ గుర్లపల్లి అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు..



**కోస్గి మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాగురి రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మన్నె బసవరాజ్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశానికి చెందిన సంఘ సంస్కర్తలలో బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే దేశ చరిత్రనే మార్చేశారని అసమానతలు, అస్పృశ్యత, కుల వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడి ఘననీయమైన మార్పులకు బాటలు వేశారని గుర్తు చేశారు. మహనీయుల జయంతి సందర్భంగా వారు అనుసరించిన మార్గాన్ని భవిష్యత్తు తరాలకు అన్వయించేలా నేటి తరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ విద్య అందించాలని వారు చేసిన కృషి ముఖ్యంగా మహిళలు ఎదగాలని జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రిబాయి పూలే చేసినటువంటి కృషిని 198 సంవత్సరాలు గడిచిన వారిని స్మరించుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు రాజకీయ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూలే దంపతుల విగ్రహాలకు ఘన నివాళి



**నర్వ మేజర్ న్యూస్:** ఎందరో మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని,ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని ఉపాధ్యాయులు యం.మల్లేశ్,ఉస్మాన్ అన్నారు. శుక్రవారం పూలే జయంతిని పురస్కరించుకుని నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలో పూలే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు వారు హాజరయ్యారు.పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ హెడ్ మాస్టర్ రాయల్ హెన్నా, ఉపాధ్యాయురాలు రాధారాణి పూలే కమిటి వ్యవస్థాపకులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యం.శంకర్,మాజీ ఎంపిపి కొండా జయరాములు శెట్టి,వివిధ పార్టీల ముఖ్య నాయకులు కె.యన్.స్వామి, ఎం.నారాయణరెడ్డి, మన్సూర్ పాష, నౌసు వెంకటయ్య,పి అంజి,బి.రవి కుమార్,పూలే కమిటీ సభ్యులు పి.రవి కుమార్ ,ముస్టిపల్లి రామాంజనేయులు గౌడ్,వార్డు సభ్యులు రాము,భీమేష్ మేస్త్రి,నర్సన్ గౌడ్,సీపూర్ ఈశ్వర్, యువకులు టి.రమేష్,కే. నారి, బి.శివశంకర్,కే.చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగింది మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** భారత సమాజ విప్లవాత్మక మార్గదర్శి, శూద్రాతిశూద్రుల మేధో జ్యోతి, మహిళా శిక్షణ ఉద్యమానికి ఆద్యుడు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నీ పురస్కరించుకొని శుక్రవారం పద్మావతి కాలనీ నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రామకృష్ణ గౌడ్ టీజీఓ జిల్లా అధ్యక్షులు ఎస్.విజయకుమార్ జిల్లా కార్యదర్శి కె.వరప్రసాద్ గారు ,ఉపాధ్యక్షులు బాలుయాదవ్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

## టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో




తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రవికుమార్, ఎన్.వెంకటేష్ ఆధ్వర్యం లో జ్యోతి రావు పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్.వి. ఎం.హాల్ దగ్గర ఉన్న జ్యోతిబాపులే విగ్రహానికి పూల మాలలు నివాళులు అర్పించారు.జ్యోతి రావు పూలే స్ఫూర్తి తో అంతరాలు లేని సమసమాజ నిర్మాణానికి నడుం బిగించాలని,ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం కాకుండా కాపాడాలని,నాణ్యమైన విద్యకోసం నిరంతరం పోరాటం కొనసాగించాలని కోరారు. జిల్లా కోశాధికారి వి.భాస్కర్,జిల్లా కార్యదర్శులు కిష్ట్యానాయక్, అజయ్, ఖాదరయ్య,జయంతి,అర్చన,జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ కె.శివరాజ్, జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి -రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రతిఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నాడు మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని, ఆయన చేసిన సేవలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, వడ్ద్య చిరంజీవి, ఆదిరాల రమేష్, తీగల శ్రీనివాస్, అల్తాఫ్, రవికుమార్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోనెల శ్రీధర్, భూపతి సింగ్ ఆధ్వర్యంలో పీఆర్టీయూ తెలంగాణ మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిబాపూలే జయంతి వేడుకలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ వద్ద గల మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు, ప్రధాన కార్యదర్శి రమాకాంత్ మాట్లాడుతూ, సమాజంలో కుల వివక్ష అసమానతలు రూపుమాపడానికి అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త పూలే అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి రమకాంత్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోనెల శ్రీధర్, భూపతి సింగ్, రాష్ట్ర కార్యదర్శి భీమ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మండల నాయకులు దండు రాఘవ, శ్యాంసుందర్ రెడ్డి, రామకృష్ణ, మనోహర్, పురేందర్, భీమ్ రెడ్డి, శివానంద్, కెంచ రాఘవేందర్, పర్వతాలు, భూత్పూర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.ల



**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో..** ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా ఆయా విభాగాల వైద్యులు, నర్సులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధన్వాడ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి మహోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర మహాత్మా జ్యోతి రావు పూలే విద్య అభివృద్ధి సేవ సంఘం అద్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి జడల బాల్ రాజ్ అధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానిలో యం. గాయత్రీ మండల విద్యాధికారి చిట్టెం మాధవ రెడ్డి, నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్, పంది రామచంద్రయ్య, జట్రం గోవర్ధన్ గౌడ్, ఉమేష్ కుమార్ గుప్తా, జుట్ల సత్యనారాయణ గౌడ్ బోదిగేల శ్రీనివాస్, కేంచే ఉదయ భాను రాఘవేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రెహమాన్ ఖాన్, జట్రం లక్ష్మయ్య గౌడ్ ఇర్ఫాన్, గువలపల్లి కొండన్న ముదిరాజ్, పటేల్ నర్సిములు, వెంకటాపురం, సురేందర్ గౌడ్, పెడుముతి గోపి, టప్ప భాస్కర్ ముదిరాజ్ సంద రాజు ముదిరాజ్ రవికుమార్ యాదవ్ మకాం సురేందర్ ఎండీ ఖాదర్ వై ఖతలప్ప బాలాస్వామి, ఉషానయ్య, కేంచే నరేందర్, కోతి నగేష్, శ్రీ బాలప్ప, శ్రీ లంకల రాజు గౌడ్, సంద లక్ష్మన్న ముదిరాజ్, ఉసు తిమ్మయ్య, కేంచే నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా పెద్దలు మాట్లాడుతూ సామాజిక విప్లవానికి పునాది వేసిన విప్లవ పోరాట యోధుడు. నవ భారత నిర్మాణానికి నాంది పలికిన సామాజిక సంఘ సంస్కర్త అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయుడు, భారత దేశ చరిత్రలో కుల నిర్మూలన కోసం రాజీ లేని పోరాటం చేసిన యోదుడు.సామాజిక అసమానతలను, రూపు మాప టం కోసం నిరంతరం ఉద్యమాలు చేసిన ఉద్యమకారుడని వారు కొనియాడారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలి రాష్ట్ర పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించాలని రాష్ట్ర పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ అన్నారు శుక్రవారం పూలే 199 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలే దంపతులకు భారతరత్న ప్రకటిస్తూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని కోరారు ప్రభుత్వ ఏర్పడిన మొదటి రోజే ప్రగతి భవనం జ్యోతిరావు పూలే భవనంగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు యువత మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో బీఎస్పీజిల్లా కాన్సెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబుస్ శివ కావలి కృష్ణ తదితరులున్నారు.

## అక్షర జ్యోతి పూలే : బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బురుగుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాలలో అక్షర జ్యోతిని వెలిగించిన మహెూన్నతుడు మహాత్మ జ్యోతిబాపూలే అని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బురుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. పూలే198వ జయంతిని సందర్భంగా జడ్చర్ల మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇంచార్జ్ సర్పంచ్ కృష్ణ కుమార్, కిషోర్ కుమార్, గోండ్ల శంకర్, కలకోటి రామస్వామి, వేణుగోపాల్ రెడ్డి, శరత్, విష్ణు మూర్తి, కావలి రామస్వామి, కొండల్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్, గోండ్ల రాములు,విష్ణు, వెంకటయ్య,రాంకొండ,దుర్మయ్య, ఊషయ్య, బొల్లె నర్సింలు, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో పూలే జయంతి సభలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ ను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్ అధ్యక్షత వహించగా ఆశ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... పూలే జీవితకాలమంతా అనాగరిక సంస్కృతికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలోఅంబికా, రేణుక,విజయలక్ష్మి, మణెమ్మ,మంజుల, యశోద, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణ వేణి చౌక్ నందు మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు. పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి పురుషులతో పాటు మహిళలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు లభించినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు సాందించి నట్లవుతాయని అన్నారు. సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి ఆయనకు మహాత్మ బిరుదు ఇచ్చారు జరిగినది. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** విద్యను ఆయుధంగా చేసుకుని అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బాసు హనుమంతు నాయుడు కొనియాడారు. మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకుని గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,లింగ వివక్షకు తావులేకుండా సమానత్వం,విద్యా,హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమునతికి బాటలు పడుతాయన్న వారి ఆలోచన తొమ్మిదినరేళ్ల బిఆర్ఎస్ పాలన స్ఫూర్తి అని అన్నారు. బిసి ఐక్యత కోసం పూలే తన జీవితాన్ని ధారపోశారని హనుమంతు నాయుడు అన్నారు. బహుజనుల,వెనుకబడిన వర్గాల కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవల్ని గుర్తుంచుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బీచుపల్లి,టవర్ ముక్బాల్,గంజిపేట రాజు, శ్రీరాములు, తిరుమలేష్, ఎండి.మాజ్, ముని మౌర్య, అంజి, జగన్, వెంకటేష్ ,ప్రవీణ్, చిన్న, కామేష్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




**సీపీఐ ఆధ్వర్యంలో...** సిపిఐ ఆఫీస్ లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాలకిషన్ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. థామస్ ఫైన్ రాసిన రైట్స్ ఆఫ్ మాన్ అను పుస్తకం చదివి ప్రభావితం చెందిన పూలే సామాజిక న్యాయం పట్ల తీవ్ర వేదనకు గురై దోపిడీ గురవుతున్న మహిళలు అన్నగారి వర్గాల కులాల కోసం పోరాటం చేశారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## సమ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఆయన జీవితం ఆదర్శమని, స్ఫూర్తికదాయకమని తెలిపారు. ఈ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు, మహ్మద్ ఇసాక్,ధరూర్ రవి,డిటిడిసి నర్సింహులు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, భాస్కర్ యాదవ్,కోటేష్,శ్రీనివాస్ గౌడ్,బాలకృష్ణ నాయుడు, ఆనంద్ గౌడ్, కరాటే సత్యం, కౌసర్ బేగ్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డియువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,జనార్థన్ రెడ్డి,కమ్మరి రాము,కృష్ణ,మధు,కరాటే సత్యం, ఎస్పీ దేవరాజు,కీఫాయిత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క 198వ జయంతిని శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సిపిఐ జండా కట్ట దగ్గర సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్ లు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన విధంగా కేంద్ర ప్రభుత్వం కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేటట్లు పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో కెవిపిఎస్, అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షుడు కే. విజయ్, కెవిపిఎస్ నాయకులు అజయ్, శ్యాంసుందర్, సుజ్ఞానం, సిపిఐ నాయకులు శ్యాంసుందర్, రవీందర్ లక్ష్మీనారాయణ, ఎర్రన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను వివిధ సంఘాలకు చెందిన నాయకులతో పాటు అన్నిరాజకీయ పార్టీల నాయకులు కలిసి పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే కృషి చేశాడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ రావు హమీద్ రమేష్ గౌడ్ మీసాల స్వామి జువ్వకృష్ణయ్య ఎల్లా గౌడ్ పురుగుల యాదయ్య బాలస్వామి గౌడ్ జనార్ధన్ శ్రీనివాసులు సైదులు రజియా బేగం జూలూరు కృష్ణయ్య నంది కృష్ణయ్య నాగ శేషు రామకృష్ణ సైదులు సాయిలు మురళి నారాయణ మల్లేష్ రమేష్ గణేష్ శివకుమార్ రమేష్ మహేష్ వాసు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



**లింగాల, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన లింగాలలో శుక్రవారం బిసి సంఘం నాయకులు కురువ శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో సేవలు చేసి వారిలో ధైర్యాన్ని నిలిపి ఆత్మగౌరవంతో బ్రతికే మార్గాన్ని చూపిన మహనీయుడని పలు వక్తలు కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం గ్రామ అధ్యక్షులు బుడ్డయ్య, శ్రీశైలం, చెన్న శ్రీను. నరసింహ, బుడ్డయ్య, శివ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బాలస్వామి, అచ్చంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, జెసిబి శ్రీను, మల్లేష్, ఎల్లేష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూలే జీవితం కార్మిక వర్గానికి ఆదర్శం రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పిడత తాడిత వర్గాల కోసం అనగారిన వర్గాల అభివృద్ధి కోసం అణచివేతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే పోరాడిన స్ఫూర్తి కార్మిక వర్గానికి ఆదర్శనీయమని సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,క్షేత్ర సహకుల యూనియన్ నేత బి కాశీనాథ్ అన్నారు. జిల్లాకేంద్రంలో సిఐటియు కార్యాలయంలో శుక్రవారం రోజున మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందని అన్నారు ఈ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా నాయకులు నర్వ వెంకటేష్,బాల స్వామి, అంజి అశోక్, భీంశప్ప,నగేష్, మహేష్, డి కృష్ణయ్య, కనకప్ప శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలే సేవలు సమాజానికి మార్గదర్శకం

### - ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర రెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు, జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శాసనమండలి సభ్యులు, కూచకుళ్ల దామోదర్ రెడ్డి, శుక్రవారం నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మహాత్మా జ్యోతిరావులే 199 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తో కలిసి ఎమ్మెల్సీ, కూచకు ళ్ల దామోదర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు కూచకు ళ్ల దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ అమరేందర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీం ఆలీ అఫ్సర్, డి.ఎస్.పి శ్రీనివాసులు, బీసీ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిరావు పూలేపూలేకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక

### - రెవెన్యూ అధనపు కలెక్టర్ మోహన్ రావు ఆదేశాలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు ఇబ్బంది లేకుండా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం అడ్డాకుల మండలం రాచాల ఇసుక డంప్ ప్రాంతాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు గనుల శాఖ,ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు.ఇసుక లభ్యత గురించి తెలుసుకున్నారు. లబ్ధిదారుల నుంచి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు అవసరమయ్యే ఇసుక సరఫరా కు తహాశీల్దార్ కు కోరిన వెంటనే తహాశీల్దార్ మన ఇసుక వాహనం ద్వారా లబ్ధిదారునికి సరఫరా చేయాలని అన్నారు.అదనపు కలెక్టర్ తో పాటు గనుల శాఖ సహాయ సంచాలకులు జి.సంజయ్ కుమార్,ఇతర అధికారులు ఉన్నారు.

## పి.హెచ్.సి.ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ రూరల్ మండలం మణికొండ పి.హెచ్.సి.ని శుక్రవారం కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సి చెకప్ కు వచ్చిన గర్భిణీ మహిళలతో మాట్లాడి ఎన్నో డెలివరీ, హిమోగ్లోబిన్ (ఐరన్) శాతం ఎంత ఉందని తెలుసు కున్నారు. హిమో గ్లోబిన్ శాతం తగ్గితే బలహీనంగా,నీరసంగా ఉంటుందని, బలవర్ధకమైన పోషక ఆహారం తీసుకోవాలని మహిళలకు సూచించారు అంగన్వాడి కేంద్రం కు వెళ్తున్నారా అంగన్వాడిలో అందించే గుడ్లు,పోషక ఆహారం తీసుకుంటున్నారా? నెలనెలకు ఆరోగ్య చెకప్ చేసుకుంటున్నారా? అని అడిగారు . మీరు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యం ఉంటారు అని వారికి సూచించారు ఈ నెలలో డెలివరీలు ఎన్ని ఉన్నాయి అని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగారు.గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ప్రతి నెల పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రోజుకు ఎంతమంది ఓ.పి. వస్తున్నారు ?సరాసరి 70 వస్తారని, ఇప్పటివరకు 35ఓపి ఎంత మంది నమోదు ఓపి రిజిస్టర్ ను పరిశీలించారు ఏమైనా మందులు కొరత ఉందా అని .మందుల కొరత లేదని తెలిపారు. నమోదైన రోగులు ఎటువంటి ఆరోగ్య%శ్రీ% సమస్యలతో వస్తున్నారు అని కలెక్టర్ ఆరా తీశారు.ల్యాబ్ ను పరిశీలించారు..ల్యాబ్ లో సేకరించిన శాంపిల్స్ ఎప్పటి కప్పుడు టి హబ్ కు పంపించాలని ఆదేశించారు.

## రైతులకు వరి ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలి

### - పొన్నకల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రైతులు వరి ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటట్లు అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి అన్నారు. శు క్రవారం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లో ఐకెపి ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేసిన సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రం లో రైతులకు వేసవి లో ఇబ్బంది లేకుండా త్రాగు నీరు,నీడ కల్పించేందుకు టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ లు సరిపడా ఉన్నాయా అని నిర్వాహకులను అడిగారు. గన్నీ లు అవసరమైన మేరకు పౌర సరఫరాల సంస్థ నుండి సరిపడా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు ధాన్యం తరలించిన రైతులతో మాట్లాడారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. పొన్నకల్ గ్రామంలో ఇసుక రీచ్ ను పరిశీలించారు.ఇసుక రీచ్ నుండి ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా మన ఇసుక వాహనం ద్వారా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కు అవసరమైన ఇసుక సరఫరా చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట ఎంపీడీఓ తదితరులు ఉన్నారు.

## ఆన్లైన్ల్ చేస్తూ పుస్తకాల పంపిణీ పారదర్శకంగా సాగించాలి - డీఈఓ రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సకాలంలో ఉచిత పాఠ్యపుస్తకాలు అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,అందుకు అనుగుణంగా ప్రస్తుత వేసవిలోనే పాఠ్యపుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాకు పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయని, నాగర్ కర్నూల్ పట్టణంలోని టెస్ట్ బుక్స్ గోదామును జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులుతో కలిసి డిఈఓ రమేష్ కుమార్ సందర్శించి, పాఠ్యపుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఆదర్శ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీలు కలుపుకొని జిల్లాలో మొత్తం 939 పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు 72,641 ముది విద్యార్థులకు సుమారు 6 లక్షల వరకు ఉచిత పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయని తెలిపారు. జిల్లాకు పుస్తకాల రాక ప్రారంభమైందని ఇప్పటివరకు 35,710 వివిధ తరగతుల మధ్య మాల పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించేలా ప్రణాళిక రూపొందించిన్నట్లు తెలిపారు. మే నెలలో జిల్లాకు పూర్తిస్థాయిలో పుస్తకాలు వస్తాయని, ఇక్కడి నుంచి మండలాలకు, మండలాల నుంచి పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచితపాఠ్యపుస్తకాలు అందజేస్తామని డిఇఓ తెలిపారు. పుస్తకాల జాబితా ఎన్ని వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు, ఏ పాఠశాలకు ఎన్ని వెళ్లాయి తదితర వివరాలన్నీ ఆన్‌లైన్ చేస్తూ అంతా పారదర్శకంగా సాగించాలనిఅధికారులను ఆదేశించారు. ఎన్ని పుస్తకాలు అవసరమో అవన్నీ పాఠశాలలు తెరవడానికి ముందే మండల కేంద్రాలకు చేర్చుతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టిందని,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి తీవ్ర కృషి చేస్తోందని, వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠ్య పుస్తకాలన్నీ పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించిందని, వేసవి సెలవులకు ముందే ఈ ఉచిత పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయన వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, వేంకటేశ్వర్లు ఉన్నారు.

## మద్యం దుకాణాలకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నేడు హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లాలోని మద్యం దుకాణాలు మూసివేయాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బారులు మద్యం దుకాణాలు కళ్ళు దుకాణాలు నేడు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మూసి ఉంచాలని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను పాటించని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పేదలు. మహిళ హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వెనకబడిన వర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757